
# ఎస్సీల వర్గీకరణ ఓ అణిచివేత కుట్ర

- జాతీయస్థాయిలో అణగ దొక్కే కుట్ర జరుగుతుంది
- ఎస్సీ వర్గీకరణను తక్షణమే రద్దు చేయాలి
- ఎస్సీ వర్గీకరణ రద్దు కోసం దేశ వ్యాప్త ఆందోళన
- దమ్ముంటే రిజర్వేషన్ల శాతం పెంచి వర్గీకరణ చేయాలి
- మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు రత్నాకర్

5లో




బుధవారం 15 -10-2025 | పేజీలు: 16



# డీసీసీ అధ్యక్ష పీఠం ఎవరికి దక్కేనో?

- దరఖాస్తులు ఆహ్వానిస్తుండటంతో పెరుగుతున్న సంఖ్య
- జిల్లాలో తెరపైకి వస్తున్న పలువురు సీనియర్ల పేర్లు
- అధిష్ఠానం మద్దతు కోసం ఆశావహుల ఆరాటం
- మంత్రులు, ఎమ్మెల్యేలతో టచ్‌లోకి ముఖ్య నేతలు
- 16న జిల్లాలో పర్యటించనున్న అబ్జర్వర్ల బృందం



కాంగ్రెస్ జిల్లా కమిటీ (డీసీసీ) అధ్యక్ష పదవి కోసం ముఖ్య నేతల మధ్య పోటీ నెలకొంది. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ త్వరలో డీసీసీ పదవులు భర్తీ చేసేందుకు సన్నద్ధం అవుతుండటంతో ఆశావహుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. డీసీసీ పదవి కోసం ఇప్పటికే దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత రాష్ట్రంలో పదవుల నియామకం చేపట్టనుండటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సమయంలో పదవులు ఆశించి భంగపడ్డ నేతలు, జిల్లా స్థాయిలో పార్టీ కోసం ఏళ్ల తరబడి కష్టపడ్డ ముఖ్య నాయకులకు పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని, త్వరలో నామినేటెడ్‌తో పాటు పార్టీ పదవుల కేటాయింపు ఉంటుందని అధిష్ఠానం ప్రకటించడంతో ఆ పార్టీ క్యాడర్‌లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

3లో

## తెలంగాణ రాష్ట్ర మాలీల సాంప్రదాయ నృత్యం, దండారి

**వాంకిడి, అక్టోబర్14( ప్రజా జ్యోతి ):** వాంకిడి మండలంలోని ఖిరిడీ గ్రామం, వాంకిడి మండలం, కుంరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో జిల్లాస్థాయి దండారి కార్యక్రమం దసరా ఉత్సవాల్లో భాగంగా కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ఈ నృత్యాన్ని పూర్వీకుల నుండి మాలీలు ఉన్న ప్రతీ గ్రామ గ్రామానా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ మరి ఈ కార్యక్రమం మాలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సెండే వాసు గ్రామ అధ్యక్షులు సెండే హన్మంతు పటేల్ లోబడే సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించారు గుర్నులే నారాయణ మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్నులే మెంగాజీ డివిజన్ అధ్యక్షులు కెరమెరి మండల అధ్యక్షుడు కోట్రంగే తిరుపతి వాంకిడి మండల అధ్యక్షుడు వాడై బాబురావు కెరమెరి గ్రామ పటేల్ సోనేరావు వివిధ గ్రామాల అధ్యక్షులు, గ్రామ పటేళ్లు



## యువత ఔత్సాహికులకు షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ పోటీలు

**ఔత్సాహికులు ఎవరైనా పాల్గొనవచ్చు.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్**



**సిర్పూర్ (టి) అక్టోబర్ 14, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పోలీస్ ఫ్లాగ్ డే అక్టోబర్ 21 పురస్కరించుకొని అమర వీరుల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు యువకు లకు ఔత్సాహికులకు,ఫోటో గ్రాఫర్లకు,వీడియో గ్రాఫర్,షార్ట్ ఫిలిం ఫోటోగ్రఫీ పోటీలు నిర్వ హిస్తున్నామని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. ఈనెల 23వ తారీకు లోపు జిల్లా పోలీసు కార్యాలయంలోని ఐటీ కోర్ విభాగంలో తమ ఫోటోలను వీడియోలను అందజేయాలి అన్నారు. గెలుపొందిన వారిని మొదటి మూడు బహుమతులను ప్రధానం చేసి, రాష్ట్రస్థాయికి ఎంపి ఔత్సాహికులు ఎవరైనా పాల్గొనే విధంగా జిల్లా పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫోటోలు లేదా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర

మిగతా 10లో

## విద్యా బోధనలో ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలి




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 14 ,( ప్రజాజ్యోతి ):** బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల విద్యా బోధనలో ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లుబట్టి విక్రమార్క ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పరిస్థితులపై మంగళవారం హైదరాబాదులో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ఉన్న సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం చేయాలని ఆదేశించారు. విద్యార్థుల విద్యా బోధనలో ఏ విధమైన ఆటంకాలు లేకుండా చూడాలని, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలతో సమన్వయం కలిగి విద్యార్థుల ప్రయోజనాలను కాపాడాలని సూచించారు. ప్రభుత్వం విద్య రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఉత్తమ మౌలిక వసతులతో విద్య అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక అధికారులను నియమించనున్నామన్నారు. సంబంధిత శాఖల అధికారులు ఈ పథకం అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, డీఈవో భోజన్న, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల అధికారులు దయానంద్, అంబాజీ, మోహన్ సింగ్ పాల్గొన్నారు.

## పత్తి పంట కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి



జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 14 ,( ప్రజాజ్యోతి ):** పత్తి పంట కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పత్తి, సోయాబీన్, మొక్కజొన్న పంటల కొనుగోలు ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పత్తి కొనుగోలు ప్రక్రియను నిర్ణీత సమయానికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. కొనుగోళ్లకు సంబంధించి ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ కోసం 'కపాస్ కిసాన్ యాప్' వినియోగించాలని తెలిపారు. రైతులకు ఈ యాప్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. రైతు వేదికల ద్వారా, గ్రామాల్లో ఏవోలు, ఏఈవోలు రైతులకు ఈ యాప్ వినియోగ విధానాన్ని వివరించాలన్నారు. రైతులు పత్తి కొనుగోలు సంబంధిత సేవల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800-599-5779 లేదా వాట్సప్ నంబర్ 8897281111 ను సంప్రదించి సమాచారం పొందవచ్చని వివరించారు. రైతుల పంటకు ఖచ్చితంగా మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తేమ శాతం విషయంలో రైతులు నష్టపోకుండా వారికి పూర్తి వివరాలు ముందుగానే తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిన్నింగ్ మిల్లులలో అవసరమైన అన్ని వసతులు ఉండేలా చూడాలని, ముఖ్యంగా అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వే బ్రిడ్జీలకు నిర్ణీత గడువులోపే స్టాంపింగ్ చేయించుకోవాలని సూచించారు. రైతులు పంటలు అమ్మిన వెంటనే వారికి నిర్ణీత గడువులోపు డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, మొక్కజొన్న, సోయాబీన్ కొనుగోళ్లలో కూడా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. త్వరలోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పంటను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులు తమ పంటను ప్రైవేటు వ్యక్తులకు విక్రయించవద్దని సూచించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు సంబంధించిన 'కపాస్ కిసాన్' యాప్ గోడప్రతులను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మార్కెటింగ్ అధికారి గజానంద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, మార్క్‌ఫెడ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు భీమ్ రెడ్డి, అబ్దుల్ హాదీ, రైతులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర డీజీపీని కలిసిన ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్

**బజార్ హత్నూర్, అక్టోబర్, 14 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీ పీ)గా ఇటీవల బాధ్యతలు స్వీ కరించిన సీనియర్ ఐపీఎస్ అధికారి బి.శివధర్ రెడ్డిని, ఆ దిలాబాద్ జిల్లా సొనాల మం డలంకు చెందిన ఏఐసీసీ (అఖి ల భారత కాంగ్రెస్ కమిటీ) వి చార్ విభాగ్ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ తుల అరుణ్ కు మార్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు.డి జి పి కార్యాలయంలో అరుణ్ కుమా ర్, డిజిపి బి.శివధర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభా కాంక్షలు తెలిపారు.





## దుర్గానగర్ శివారులో అక్రమంగా ఇసుక తరలింపు.

**మావాలా అక్టోబర్ 14 (ప్రజ్యజ్యోతి ):** ఆదిలాబాద్ జిల్లాలోని దుర్గానగర్ శివారు పరిసర ప్రాంతంలో అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడుతున్నారు అటవీ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు, ఇసుక కొనుగోలు దారులు ఈ ఇసుక ఎక్కడి నుండి ఇసుక తెచ్చారు అని అడిగితే తరణం నుండి లండా సాంగ్వి నుండి తీసుకొనివచం అని మాయమాటలు చెప్పి డబ్బులు దండుకుంటున్నారు,పట్టపగలు ఇసుక తవ్వకాలు జరుగుతున్నప్పటికి అటవీ శాఖ అధికారులు స్పందించక పోవడం గమనార్హం, ఇక్కడ కొంత అటవీ శాఖ అధికారుల పాత్ర ఉన్నటుగా కొంత కనపడుతుంది అటవీ శాఖ ఇటువంటి విషయాలపై ఏమి పట్టనట్టుగా ఉండటం కొసమేరుపు.

## ఇందిరా నగర్ అంగన్వాడీలో పోషక మాసం



**ఖానాపూర్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణం ఇందిరానగర్ లోని అంగన్వాడి కేంద్రాల్లో పోషణ అభినయ ప్రోగ్రామ్ లో బాగంగా అన్నప్రాసన శ్రీమంతం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని , ప్రతిరోజు అంగన్వాడి కేంద్రానికి వచ్చి భోజనం చేయాలనిఅన్నారు కార్యక్రమంలో హెచ్ ఎం షరీఫా తాజా మాజీ కౌన్సిలర్ పరిమిలత అంగన్వాడీ టీచర్ పుష్పలత, ఆయా గంగమ్మ మెప్మాసిబ్బంది మంగ,గర్భిణీలు ,బాలింతలు ప్రీస్కూల్ పిల్లల తల్లులు పాల్గొన్నారు.


## అజిత్ సీడ్స్ సోయాబీన్ పంట క్షేత్ర ప్రదర్శన

రైతులకు అవగాహన కల్పిస్తున్న కంపెనీ ప్రతినిధులు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 (ప్రజాజోతి):** నర్సాపూర్ మండలంలోని కుస్లి గ్రామంలో అజిత్ 802 రకం సీడ్స్ కంపెనీ ఆర్ ఎం వేణు యాదవ్, ఎస్ ఓ భూషణ్ ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు నర్సాపూర్ మండలంలోని కుస్లి గ్రామంలో గణేష్ పటేల్ రైతు చేన్లో అజిత్ 802 సోయాబీన్ రకం ను అవగాహన సదస్సు నిర్వహించారు.అజిత్ సీడ్స్ ఆర్ ఎం వేణు యాదవ్ మాట్లాడుతూ అజిత్ సీడ్స్ కంపెనీ వారి సోయాబీన్ రకం ఏపుగా పెరిగి అన్ని రకాల వాతావరణం పరిస్థితిలను చీడ పురుగులను సమర్థంగా తట్టుకొని ఒక్క మొక్కకు సుమారు 45 నుండి 48 సోయాబీన్ కాయలు కాస్తున్నాయి రైతులు ఇలాంటి అధిక దిగుబడి ఇచ్చే అజిత్ సీడ్స్ ను రైతులు ఎంచుకోవాలని సూచించారు.అదేవిధంగా దాదాపు ఎకరానికి 12నుండి 15 కుంటలు దిగుబడి వస్తుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.



# డీసీసీ అధ్యక్ష పీఠం ఎవరికి దక్కేనో




**మంచిర్యాల, ప్రజా జ్యోతి:** దీంతో పదవులు ఆశిస్తున్న నాయకులు ఎమ్మెల్యేల ద్వారా పార్టీ అధిష్ఠానానికి విజ్ఞప్తులు చేస్తున్నారు. డీసీసీ పదవిని జిల్లాలోని శాసనసభ్యులకే ఇవ్వాలని గతంలో పార్టీ సూత్రప్రాయంగా నిర్ణయించినప్పటికీ, ఇతర ముఖ్య నేతలకే ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో డీసీసీ పదవుల అంశం తీవ్ర చర్చనీయాంశం అవుతోంది. కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష నియామకం కోసం పీసీసీ ఇప్పటికే దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించింది. ఈ క్రమంలో డీసీసీ పదవిని ఆశిస్తున్న పార్టీ సీనియర్ నాయకులు జిల్లాలో పర్యటిస్తున్న ఏఐసీసీ పరిశీలకులను కలిసి దరఖాస్తులు ఇవ్వాలని పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఇప్పటికే సూచించారు. దీంతో జిల్లాలోని పలువురు సీనియర్ నేతలు, క్రియాశీలకంగా ఉన్న వారు దరఖాస్తు సైతం చేసుకున్నారు. ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు సతీమణి కొక్కిరాల సురేఖ ఉన్నారు. రెండు పర్యాయాలుగా ఆమె పదవిలో ఉన్నారు. జిల్లాలోని మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో పార్టీ కోసం కష్టపడ్డ పలువురు సీనియర్ నాయకులు ఉండగా, వారంతా ప్రస్తుతం ఆయా నియోజక వర్గాల ఎమ్మెల్యేల కనుసన్నల్లో పయనిస్తున్నారు. దీంతో స్వతహాగా డీసీసీ పదవిని అలంకరించే స్థాయి గల వ్యక్తుల కోసం అధిష్ఠానం అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాకు చెందిన పలువురు సీనియర్ల జాబితాను ఇప్పటికే తెప్పించిన అధిష్ఠానం వారితో దరఖాస్తు కూడా చేయించినట్లు తెలుస్తోంది. డీసీసీ పదవి కోసం జిల్లాలోని మూడు నియోజకవర్గాల నుంచి పలువురు సీనియర్లు పోటీ పడుతున్నారు. మంచిర్యాల నియోజక వర్గం నుంచి ప్రస్తుత అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ మరోమారు డీసీసీ పదవిని అలంకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రెండు పర్యాయాలు పదవిని అలంకరించిన ఆమెకు క్యాడర్‌ను ఏకతాటిపై ఉంచారన్న పేరు ఉంది. ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటారనే పేరు ఉంది. ప్రస్తుతం పదవిని అలంకరిస్తున్న కొక్కిరాల సురేఖనే మరోమారు కొనసాగించవచ్చుననే ప్రచారం కూడా జరుగుతోంది. అయితే సురేఖ ఇప్పటికే రెండుసార్లు డీసీసీ అధ్యక్షురాలిగా పనిచేసినందున మళ్లీ ఆమెకే ఇవ్వకపోవచ్చుననే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. డీసీసీ అధ్యక్ష పదవిని ఆశిస్తున్న వారిలో జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు కేవీ ప్రతాప్ కూడా ఉన్నారు. ఆయన మంత్రి గడ్డం వివేకానంద, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌తో సన్నిహితంగా ఉంటున్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లోనూ వారికి మద్దతుగా ప్రచారంలో కూడా పాల్గొన్నారు. ప్రతాప్ తనదైన శైలిలో ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. అలాగే చెన్నూరు నియోజకవర్గానికి చెందిన సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.

## ఇటీవల జాతీయ స్థాయిలో అ వార్డు పొందిన జిల్లా కలెక్టర్ ను సన్మానించిన జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు

**ఆదిలాబాద్ టౌన్, అక్టోబర్ 14, (ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధ్యక్ష తన కలెక్టర్ సమావేశ మంది రంలో మంగళ వారం జిల్లా వి జిలెన్స్, మానిటరింగ్ కమిటీ స మీక్ష సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో వరుసగా నాలుగు సార్లు కలెక్టర్ ఆధ్వర్యంలో ఆ దిలాబాద్ జిల్లాకు అవార్డులు రావడం, ప్రజా సమస్యల పరి ష్కారం కోసం ప్రభుత్వం అంది స్తున్న అవకాశాలను క్షేత్ర స్థా యిలో అమలు చేయడం లో శ్ర మిస్తున్న కలెక్టర్ కి శు భాకాంక్ష లు తెలుపుతూ కలెక్టర్ కి పు ష్పగుచ్చం అందించి శాలువతో సన్మానించడం జరిగింది, ఈ సన్మాన కార్యక్రమంలో ఆదిలా బాద్ శాసన సభ్యులు పాయ ల్ శంకర్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, సంయుక్త కలెక్టర్ శ్యామల దేవి అసిస్టెంట్ కలెక్ట ర్, అదనపు కలెక్టర్, డిఎస్పీ, ఎస్పీ కార్పొరేషన్, డిఎస్ డిఓ సునీత, మనోహర్ తదితరులు పాల్గొన్న డిస్టిక్ విజలెన్స్ %ൠ% మానేటరింగ్ మెంబెర్స్ %ൿ% డివి ఏంసి%ൾ% సభ్యులు అయిండ్ల శశి కాంత్ ఆరెల్లి మల్లేష్, మెస్రం జంగు బాపు, బాలశంకర్ కృష్ణ, పంద్రం శ్యామల, తోట విజ య్, ఉషారాణి, లక్ష్మి కాంత్ సన్మానించారు.





## మాదిగా హక్కుల పరిరక్షణ కమిటీమినీ నియమించిన వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (ప్రజాజోతి):** మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యాప్తంగా తన కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తోందని. సమాజ హక్కుల పరిరక్షణ మరియు సంఘ బలోపేతంలో మీరు చూపిన అంకితభావం, నిబద్ధతను గుర్తించి, ఈ నియామకం ద్వారా సమితి సిద్ధాంతాలు, లక్ష్యాలు, మరియు విధానాలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమర్థవంతంగా అమలు చేస్తూ, సమాజ అభివృద్ధికి మా వంతు కృషి చేస్తామని.నియామకం మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకే ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగింది వీరి నాయకత్వంలో సమితి మరింత బలపడి, మాదిగ సమాజ హక్కుల సాధనలో కీలక పాత్ర పోషిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కత్తి విష్ణు జిల్లా అధ్యక్షులు, దాసరి శివ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి,రామంచు రాము నిర్మల్ జిల్లా అధికార ప్రతినిధి, కొండూరు రాజేందర్ నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు, కొల్లూరు కృష్ణ నిర్మల్ జిల్లా కార్యదర్శి, మామడ మండల అధ్యక్షులు చిట్యాల వినోదు మాకు అంకితభావంతో పదవిని ఇచ్చిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.



## 23 న శ్రీ మహాలక్ష్మి మందిరం లో గ్రామ దేవతల విగ్రహాల ప్రతి స్టాపన

**బజార్ హత్నూర్, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):** బజార్ హత్నూర్ మండల కేం ద్రంలోని శ్రీ మహాలక్ష్మి మంది రంలో అల్లే శ్రీ మైసమ్మ,, దొడ్డి కాడి మైసమ్మ, మారేమ్మ, ఎల్ల మ్మ, పోచమ్మ, పోతారాజుల విగ్రహాల ప్రతిస్థాపన కార్యక్ర మం ఉంటుందని, బజార్ హ త్నూర్ గ్రామ పెద్దలు, ప్రజలు అందరు కలిసి ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక కరపత్రా న్ని విడుదల చేశారు. దీని ప్రకా రం ఈ నెల 23న గురువారం సాయంత్రం 4 గంటకు విగ్రహ ఊరేగింపు, గణపతి పూజ, కలషస్థాపన దేవవాస్తు మం డల పూజ, నవగ్రహ పూజ, జాలాది వాస,అన్నాది వాస, శయనాది వాస,హావన ప్రారం భం కార్యక్రమంలు ఉంటాయ ని, ఈ కార్యక్రమంలో గ్రామస్తు లు, మహిళా మణులు సంప్ర దాయదుస్తులు దరించి మంగ ళ హారతులతో పాల్గొనాలని పేర్కొన్నారు. మరుసటి రోజు అయిన 24 వతేది శుక్రవారం అనురాధ నక్షత్ర యుక్త ఉద యం 4:51 నిముషాల సమ యమున కన్యా లగ్న సుము హూర్తమున పూజ జరుగునని వివరించారు. వాస్తు స్థాపన, మహా స్నానం,అమృతాభిషేకం దేవతా ప్రాణప్రతిష్ట,ధ్వజా రో హన, పూజా హెూమం, పూర్ణా హుతి జరు పబడునని, అనం తరం తీర్థ ప్రసాదాలు, అన్న మహా ప్రసాదాలు ఉంటాయని అన్నారు. అనంతరం 4 గంట లకు అన్నదాన కార్యక్రమం ఉం టుంది.ప్రజలు, మహిళలు, ఈ కార్యక్రమం లో పెద్ద మొత్తం లో పాల్గొని విజయ చేయండని ఆ కర పత్రంద్వారా విజ్ఞప్తి చేశా రు.

## అండర్-17బాయ్స్ - గర్ల్స్ సా ఫ్ట్ బాల్ పోటీలు, ఎంపిక

**బజార్ హత్నూర్, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):** బజార్ హత్నూర్ మండల కేం ద్రంలోని జిల్లా పరిషత్ సెకండ రీ పాఠశాలలో మంగళవారం అండర్-17 బాయ్స్ %ൠ% గర్ల్స్ సాఫ్ట్ బాల్ పోటీలు, సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీలను పాఠ శాలలోని మైదానంలో నిర్వ హించారు. స్కూల్ గేమ్స్ సెక్రటరీ ఆడే.రామేశ్వర్, ప్రధా నోపాధ్యాయులుజె.భూమన్న,పీడీ ఎస్.కె అఖిల్ లు పోటీల ను ప్రారభించారు. ఈ పోటీల లో ప్రతిభ కనబర్చిన క్రీడా కా రులు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు వెళతారని వారు చె ప్పారు. పలువురు ఉత్సాహ వంతులైన క్రీడా కారులు పాల్గొ న్నారు.



## త్వరలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**మార్కెట్ కమిటీ చైర్మన్ సోం భీమరెడ్డి ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్**



**లక్ష్మణ చాంద, అక్టోబర్14 (ప్రజా జ్యోతి):** రెండు రోజుల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభిస్తుందని నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోం భీమరెడ్డి, వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్ తెలిపారు. మొక్కజొన్న కనీస మద్దతు ధర 2400 రూపాయలను ప్రభుత్వం నిర్ణయించిందని కావున రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. త్వరలో సోయాబీన్ పంటకు కూడా కేంద్ర ప్రభుత్వం అనుమతి రాగానే కొనుగోలు ప్రారంభిస్తామని వారు తెలిపారు.

## తెలంగాణ రైజింగ్ విజన్2047 సర్వేలో ఉద్యోగులందరూ పా ల్గొ నాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 14, (ప్రజా జ్యోతి):** తెలంగాణా రాష్ట్రాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమరం గంలో అగ్రగామిగా నిలబెట్టే దుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ -20 47 డాక్యుమెంటును రూపొం దిస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి ఆకాంక్షలకు అను గుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ త యారీలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వామ్యం పొందేలా సిటిజ న్ సర్వే చేపట్టారు.అక్టోబర్ 10 న ప్రారంభమైన ఈ సర్వేలో రా ష్ట్ర ప్రజలు, ఎన్.ఆర్.ఐ లు పె ద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కా గా, ఈ తెలంగాణ రైజింగ్ విజ న్ -2047లి సర్వే లో రాష్ట్రంలో ని ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ విలువైన సలహాలు, సూచన లు అందించాల్సిందిగా కోరు తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తూ నేడు సర్క్యులర్ జారీ చేసింద న్నారు. ఈనెల 25 వ తేదీ వర కు జరిగే విజన్-2047 సర్వే లో అందరు ఉద్యోగులు పాల్గొ నడం తోపాటు ఈ సర్వే లింక్ ను, క్యూ ఆర్ కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శిం చడంతో పాటు విస్తృత ప్రచా రం నిర్వహించాలని రాష్ట్ర ప్ర భుత్వ ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ఆ సర్క్యులర్ లో ఆదే శించారు. ఈ సర్వేలో పాల్గొనే దుకు గాను http//www. telangana.gov.in/telang anarising అనే లింక్ ద్వారా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఏపీ సిఎం చంద్రబాబు నాయుడును కలిసిన ఆదిలాబాద్ ఎంపీ



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 14, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యు లు గోడం నగేష్ ఢిల్లీలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చం ద్ర బాబు నాయుడుని మంగళ వారం మర్యాద పూర్వకంగా క లిశారు.ఈ సందర్భంగా చంద్ర బాబు నాయుడు వారు 31 సంవత్సరాల క్రితం ఉమ్మడి రా ష్ట్ర రాజకీయాలలో తను అవ కాశం ఇచ్చిన తీరును సహచ ర మంత్రిగా, ఎమ్మెల్యేగా,రాష్ట్ర కార్పొరేషన్ చేర్మెన్ గా, పార్టీలో జిల్లా ప్రధాన కార్యదర్శి గా, జి ల్లా పార్టీ అధ్యక్షునిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వారితో కలసి నడిచిన రోజులను నెమ రేసుకున్నారు.

## రైతు ఆత్మహత్య చేసుకున్న బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసానివ్వాలి

**రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 14, (ప్రజా జ్యోతి):** అప్పుల బాధ భరించలేక, క్షని కావేశం లో ఆత్మహత్య చేసు కున్న రైతు కుటుంబ బాధితు లకు ఆర్థిక భరోసా ఇవ్వాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అ ధ్యక్షుడు సంగెపు బొర్రన్న డి మాండ్ చేశారు. మంగళవారం బేలా మండలంలోని గత కొన్ని రోజుల క్రితం శంషాబాద్ గ్రా మానికి చెందిన కోడె గోవింద్ అనే కౌలు రైతు ఆత్మహత్య చే సుకున్న కుటుంబాన్ని రైతు ఆ తృహత్యల నివారణ కమిటీ, రై తు స్వరాజ్య వేదిక జిల్లా అ ధ్యక్షులు సంగెపు బొర్రన్న తో పాటు ప్రమోద్ తో కలిసి ఆత్మ హత్య చేసుకున్న రైతు కుటుం బ వివరాలు, తాను కౌలుకి తీ సుకున్నా భూమిలో వేసిన పం టలకు అయినా ఖర్చుల వివ రాలను నమోదు చేసుకోవడం జరిగింది. వాస్తవంగా గత రెం డు మూడు సంవత్సరాల నుం డి అధిక,అత్యల్ప వర్షపాతం నమోదు కావడంతో తాను ఆ శించినంత పంట దిగుబడి రా లేదని మనివేదనకు గురై తను సాగుచేస్తున్న కౌలు భూమిలో నే పురుగులమందు తాగి చని పోయాడు. ఈ యొక్క కుటుం బానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రక టించిన జీఓ నంబర్ 194 ప్ర కారంగా ఆరు లక్షల రూపాయ ల పరిహారం ఇచ్చి ఈ కు టుం బానికి ఆర్థిక భరోసా కల్పించే విధంగా ప్రయత్నం చేయవల సిన అవసరం ఉందని అయన అన్నారు.కుటుంబ యజమా ను రాలికి నెలకు 5000 రూపా యల పెన్షన్ ఇవ్వాలని, గ్రామీ ణ ప్రాంతాల్లో వ్యవసాయ శాఖవారు, రెవెన్యూ సిబ్బంది కలిసి రైతు ఆత్మ హత్యాలు జ రు గకుండా అవగాహనా సద స్సులు నిర్వహించాలని, ప్రతి రైతుకి ఆర్థిక భరోసా కల్పించే విదంగా చిరు ధాన్యలపై, ఆకు కూరగాయల సాగును ప్రోత్స హించే విదంగా, నెలసరి ఆదా యం 15,000 రూపాయలు ఉండే విదంగా ప్రయత్నం చే యవలసిన అవసరం ఉందని సంగెపు బొర్రన్న తెలిపారు. ఇం దులో కె. ప్రమోద్, అక్షయ్ తో పాటు తదితరులు పాల్గొన్నా రు.

## అమరవీరుడు ఆర్ శంకర్ జ్ఞా పకార్థం బ్యారక్ ప్రారంభం

- ఫ్లాగ్ డే వారోత్సవాలలో భా గంగా కార్యక్రమం నిర్వహణ
- కుటుంబ సభ్యుల సమక్షంలో విశ్రాంతి బ్యారక్ ప్రారంభం
- ఉట్నూర్ సబ్ డివిజనల్ అధి కారులతో నేర సమీక్ష సమావే శం
- సబ్ డివిజనల్ పరిధిలో గంజా యి గుడుంబా అసాంఘిక కా ర్యకలాపాలు జరగకుండా పూ ర్తిగా రూపుమాపాలని ఆదేశా లు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 14, (ప్రజా జ్యోతి):** అక్టోబర్ 21 ఫ్లాగ్ డే వారోత్స వాల లో భాగంగా జిల్లా సం ఘ విద్రోహశక్తులతో పోరాడి అసువులు బాసిన అమరవీ రుల జ్ఞాపకార్థం మంగళ వారం ఉట్నూర్ లో అమరవీరుడు ఆర్ శంకర పేరుపై బ్యారక్ ను ప్రారంభించారు. ఆర్ శంకర్ 1999వ సంవత్సరంలో బోథ్ లో సంఘవిద్రోహశక్తులతో పోరాడి అసువులు బాసిన విషయాన్ని జ్ఞాపకం చేశారు. ఆర్ శంకర్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఈరోజు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్, ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ అధికారులు సమక్షం లో పూజా కార్యక్రమాలు నిర్వ హించి రిబ్బన్ కట్ చేసి బ్యారక్ ను ప్రారంభించారు. ఉట్నూర్ సబ్ డివిజనల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, ముఖ్యంగా మండలాలలో ప్రజ లతో రైతులతో సత్సంబంధా లను మెరుగుపరుచుకోవాలని యువతకు ప్రజలకు ఆదివాసీ లకు గాంజాయి మాదక ద్రవ్యా ల పట్ల అవగాహన కార్యక్రమా లు నిర్వహించి వాటి వల్ల కలు గు అనర్థాలపై చైతన్య పరచా లని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించ కుండా గుడుంబా పేకాట, మ ట్కా లాంటివి జరగకుండా పటి ష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా జి ల్లా పోలీసు కార్యాలయంలో వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేకం గా సమీక్ష సమావేశాన్ని నిర్వ హించారు. బాధితులు సమ ర్పించడం ఫిర్యాదుల పట్ల తీ సుకోవలసిన చర్యలపై సిబ్బం ది చేసిన విధి విధానాలపై క్షు ణ్ణంగా సమీక్ష నిర్వహించారు. అదేవిధంగా దీర్ఘకాలికంగా పెం డింగ్ లో ఉన్న కేసుల వివరా లు వాటి స్థితిగతులు దర్యాప్తు పూర్తి చేసిన కేసుల వివరాలు ప్రతి ఒక్కదానిపై పరిశీలన చేసి అధికారులను అడిగి తెలుసు కున్నారు. మండలాలలో ప్రభు త్వ రాయితీ బియ్యం అక్రమా ర్కుల పాలు కాకుండా పర్యవే క్షించాలని సూచించారు. రాత్రి సమయాలలో డ్రంక్ అండ్ డ్రై వ్ టెస్టులు నిర్వహిస్తూ వాహ నాల ప్రమాదాలను అరికట్టా లని సూచించారు. ఎట్టి పరిస్థి తుల్లోనూ ఓపెన్ డ్రింకింగ్ జరగ కుండా డయల్ 100 ద్వారా పె ట్రో కార్ ద్వారా సాయంత్రం స మయాలలో గస్తీ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. బాధితు ల ఫిర్యాదుల పట్ల బాధ్యత యుతంగా వ్యవహరిస్తూ వారి సమస్యలపై సత్వరమే పరి ష్కారం లభించే దిశగా కృషి చే యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అద నపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీ ఎ స్, ఉట్నూర్ సీఐ ఎం ప్రసాద్, నార్నూర్ సీఐ పి ప్రభాకర్,ఆర్ శంకర్ భార్య ఆర్ దూరి భా య్, కుమార్తె నిర్మల, ఎస్సైలు సాయన్న, ప్రవీణ్ ,అఖిల్, సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.



# ఎస్సీల వర్గీకరణ ఓ అణిచివేత కుట్ర




**ఆదిలాబాద్ బ్యూరో,, అక్టోబర్ 14, (ప్రజా జ్యోతి):** ఎస్సీ వర్గీకరణ అనేది అణగ దొక్కేందుకు జాతీయ స్థాయి లో జరుగుతున్న ఒక కుట్ర అని ఆ కుట్రలో భాగంగానే ఎస్సీల ను వర్గీకరించాలని ప్రభుత్వా లు ఉవ్విళ్ళూరుతున్నాయని, దానిని ఎట్టి పరిస్థితుల్లో తిప్పి కొడతామని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు రత్నాకర్ అన్నారు. మంగళవారం ఆది లాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరు ల సమావేశంలో ఆయన మా ట్లాడారు.ఎస్సీల ఎదుగు దల ను చూసి ఓర్వలేక ఈ వర్గీకర ణ అంశాన్ని తెరపైకి తెస్తున్నా రని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేప ట్టేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్ర యత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభు త్వం ఎప్పటినుంచో వ్యతిరేకం గానే ఉందని ఆయన పేర్కొ న్నారు. ఎస్సీ వర్గీకరణ ను తక్షణమే రద్దు చేయాలని, దీనిని రద్దు చేసే వరకు జా తీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యమం లేవనెత్తుతామని ఆయన పేర్కొన్నారు. దేశ వ్యా ప్తంగా ఉన్న మాలలోని ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చే పట్టేందుకు తాము దేశవ్యాప్త పర్యటన చేపడుతున్నామని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ పై ప్రభుత్వాల వైఖరి ఏమిటో స్ప ష్టం చేయాలని ఆయన డి మాండ్ చేశారు. బిజెపికి కేం ద్రంలో, ఇతర రాష్ట్రాల్లో ఎదు రుదెబ్బలు తగులు తున్నాయ ని, ఎస్సీ వర్గీకరణకు బిజెపి ప్ర భుత్వాలు ముందుకు రావడం వల్ల బిజెపికి కౌంట్ డౌన్ ప్రారం భమైందని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్ లో నరేంద్ర మోడీ ని ఓడించింది మాల మహానా డు నాయకుడిని అన్నారు. మ ధ్యప్రదేశ్ లో జనరల్ స్థానాల్లో మోడీ ఓటమి చవి చూశారని, యుపి లో కూడా 30 స్థానాల్లో బిజెపి ఓటమి చవి చూసిందని ఆయన పేర్కొన్నారు. అయిన ప్పటికీ నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీ కరణకు అనుకూలంగా వ్యవ హరిస్తున్నారని ఆరోపించారు. వర్గీకరణ పేరుతో ఎస్సీలను అణగదొక్కే కుట్ర జరుగుతుం దని, ఎస్సీలను అభివృద్ధి చెం దకుండా వర్గీకరణ పేరుతో అడ్డు తగులు తున్నారని ఆ యన ఆరోపించారు. ఎస్సీల అభివృద్ధిని అణిచివేసేందుకు ఈ వర్గీకరణ అంశం తెరపైకి తీసుకువచ్చారని ఆరోపించా రు. ఎస్సీ వర్గీకరణతో ఎస్సీలు ఏమాత్రం అభివృద్ధి చెందరని మరింత అనగదొక్కబడతారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ దేశంలో ఎక్కడ కూడా జరగని వ్యమని, ఎస్సీ లందరినీ ము ఖ్యంగా మాలలను ఏక తాటి పైకి తెచ్చి పెద్ద ఎత్తున ఆందోళ న చేపట్టామని, ప్రభుత్వాల మె డలు వంచి ఎస్సీ వర్గీకరణ ర ద్దు చేయిస్తామని పేర్కొన్నారు. తక్షణమే ప్రభుత్వాలు ఉద్య మం తీవ్రతను పాకముందే ఎ స్సీ వర్గీకరణను రద్దు చేయాల ని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీ కరణను కేవలం ఉద్యోగాల్లో మాత్రమే అమలు చేసే కుట్ర చేస్తున్నారని, మంత్రి వర్గం లో వర్గీకరణ అవసరం లేదా అని ప్రశ్నించారు. వర్గీకరణ అమలు చేస్తే అన్నింట్లో చేయాలని అ న్నారు. వర్గీకరణ పేరుతో కేవ లం ఎస్సీలకు వందకు నాలు గు చొప్పున మాత్రమే స్థానాల్లో అవకాశం కల్పించి చేతులు దులుపు కుంటు న్నారని, ఎస్సీల అభివృద్ధికి వర్గీకరణ అవసరమని చెప్పడం పచ్చి అబద్ధమని అది కేవలం అనగ దొక్కేందుకు మాత్రమేనని అ న్నారు. వర్గీకరణ అమలు కు ముందుకు వస్తున్నారని, దీని వల్ల ఎస్సీలు ఏమాత్రం అభి వృద్ధి చెందరని పేర్కొన్నారు. దేశంలో అనేక చోట్ల మాలలు అభివృద్ధి చెందుతుంటే కొంద రు సహించలేని పాలకులు ఎ స్సీలను అణగదొక్కేందుకు కుట్రలు పన్నుతున్నారని అ న్నారు. బిజెపి పాలకులు ఎస్సీ ల అభివృద్ధిని ఓర్వలేక పోతు న్నారని అన్నారు. దేశంలోని మాలలు అందరూ ఏకతాటిపై కి వచ్చి ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని ఆయన పిలుపు ని చ్చారు. మాలలు ఐక్యతగా ఉండి సమస్యల సాధన కోసం పోరాడాలని, తమ ఐక్యతను చాటి చెప్పాలని కోరారు. సా మాజిక న్యాయం పేరుతో పా లకులు ఎస్సీలకు అన్యాయం చేస్తున్నారని బుయ్యబట్టారు. ఎస్సీ వర్గీకరణ అమలు జరిపి నట్లయితే ఉద్యమం రుచి చూ డాల్సి ఉంటుందని హెచ్చరిం చారు. తక్షణమే తెలంగాణ రాష్ట్రం తో పాటు ఇతర రాష్ట్రా ల్లో కూడా ఎస్సీ వర్గీకరణను వెంటనే నిలిపివేయాలని దా నిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే దశలవారీగా పెద్ద ఎత్తున ఆం దోళన కార్యక్రమాలు చేపట్టి ప్ర భుత్వాలను స్తంభింప చేస్తామ ని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో మాల మహానాడు నాయకులు ఆసాద్ పురుషో త్తం, బొజ్జ శరత్, కంచర్ల రాజు, తీగల శ్రీనివాస్, బాల శౌరి మ ల్యాల తదితరులు పాల్గొన్నా రు.

## ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ 2026 లో 6వ తరగతి లో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల

**మంచిర్యాల ,13,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** మీ పిల్లలు 5వ తరగతి చదువుతున్నారా? అయితే ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ 2026 కు గాను 6వ తరగతి లో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల అయ్యింది. పూర్తి వివరాలను మంచిర్యాల జిల్లాలోని సృష్టి నవోదయ అండ్ సైనిక్ ఎంట్రెన్స్ స్కూల్ (డే-రెసిడెన్షియల్) కరస్పాండెంట్ మంగళవారం తెలిపారు . అర్హతల ప్రకారం ప్రస్తుతం 5వ తరగతి చదివే విద్యార్థులు అమ్మాయిలు,అబ్బాయిలు దరఖాస్తు చేసుకోవచ్చు. 6వ తరగతి ప్రవేశం కోసం 10 నుంచి 12 సంవత్సరాల వయస్సు ఉండాలి. అనగా 01 ఏప్రిల్ 2014 నుంచి 31 మార్చ్ 2016 మధ్య జన్మించి ఉండాలి. వివరాలను ఆన్ లైన్ అప్లికేషన్ లో ఈ నెల 10 నుంచి ఈ నెల చివరి తేదీ: 30 లో దరఖాస్తు చేసుకోవాలి. పరీక్ష తేదీ: తర్వాత ప్రకటిస్తారు. 6వ తరగతి వారికి (125 ప్రశ్నలు 300 మార్కులు) ఉంటాయి . అప్లికేషన్ ఫీజు



ప్రకారం జనరల్ , ఓబీసీ లకు 850, ఎస్సి, ఎస్టి లకు 700 ఉంటుంది. ఇక కావలసిన సర్టిఫికేట్లు,ఇతర ప్రకారం స్టూడెంట్ పాస్ ఫోటో, . స్టూడెంట్ లెఫ్ట్ హ్యాండ్ థంబ్ ఫింగర్ ప్రింట్ ,. సిగ్నేచర్ ఆఫ్ స్టూడెంట్, ఆధార్ , క్యాస్ట్ సర్టిఫికేట్, బర్త్ సర్టిఫికెట్, రెసిడెన్స్ సర్టిఫికెట్, ఓబీసీ సర్టిఫికెట్ లు ఉండాలి. దరఖాస్తు కోసం htttp://www.nta. ac.in% లేదా http://exams.nta.nic.in వెబ్ సైట్ ను సందర్శించాలని ఇతర వివరాలకు మొబైల్ .9849583110, 7794003110 సంప్రదించాలని తెలిపారు .



## బజార్ హత్నూర్ ఎస్ సీ వసతి గృహానికోసం శాశ్వత భవనం మంజూరి కావాలి.

**బజార్ హత్నూర్, అక్టోబర్, 14(ప్రజా జ్యోతి):** బజార్హత్నూర్ మండల కేంద్రంలో ఎస్సీ హాస్టల్ లో కనీస సౌకర్యాలు, మరుగుదొడ్ల %a% స్టడీ హాల్, పడుకోవడానికి మంచాలు లేకపోవడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారని వీరి కోసం ఒక శాశ్వత భవనం మంజూరి ఇవ్వాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషాను డీవీఎంసీ సభ్యులు వినతిపత్రం ఇస్తూ కోరారు.మంగళవారం రోజు డీవీఎంసీ సమావేశం లో బజార్ హత్నూర్ మండల సమస్యలు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో.ఆదిలాబాద్ శాసన సభ్యులు పాయల్ శంకర్ , జిల్లా ఎస్ పి అఖిల్ మహాజన్, సయుక్త పాలనధికారి శ్రీమతి శ్యామల దేవి, అసిస్టెంట్ కలెక్టర్, అదనపు కలెక్టర్, డి ఎస్ పి, ఎస్ సీ కార్పొరేషన్ డి ఏస్ డి ఓ శ్రీమతి సునీత, మనోహర్ లు,డిస్టిక్ విజిలెన్స్ %a%మానేటరింగ్ మెంబెర్స్ %ళి bవీజర% సభ్యులు. ఆరెల్లి మల్లేష్, మెస్రం జంగు బాపు, బాలశంకర్ కృష్ణ, పంద్రం శ్యామల, తోట విజయ్, ఉషారాణి, లక్ష్మి కాంత్ సన్మానించారు.

## అతి త్వరలో పత్తి కొను గోళ్ళు ప్రారంభం

**లక్ష్మణ చాంద, అక్టోబర్ 14(ప్రజా జ్యోతి) :** మండలంలో అతి త్వరలో పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమవుతాయ ని ఏవో వసంతరావు మంగళవారం రోజున రైతు వేదికలో ఆయన మాట్లాడారు. మొదటగా రైతులు వారి సర్వేనెంబర్ ప్రకారం స్థానిక రైతు వేదిక లో ఏ ఈవో దగ్గర స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. అలాగే సీసీఐ ద్వారా కపాస్ యాప్ ను ప్రతి రైతు డౌన్లోడ్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

# గెస్ట్ లెక్చరర్ల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

☐ డిఇఓ కార్యాలయం ఎదుట గెస్ట్ లెక్చరర్ల ధర్నా

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 14, (ప్రజా జ్యోతి):** గెస్ట్ లెక్చరర్లకు పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేస్తూ డిఐ ఈఓ కార్యాలయం ఎదుట మంగళ వారం ధర్నా నిర్వహించారు. రెగ్యులర్ అ ధ్యాపకులకు సమానంగా భోధ నలు చేస్తున్నప్పటికీతమకు తగిన గుర్తింపు లభించడం లేదని వాపోయారు. ఈ మేర కు నిరసన చేపట్టి తమ డి మాం డ్లను ప్రాస్తావిస్తూ నినా దాలు చేశారు. ఈ కార్యక్రమం లో గెస్ట్ లెక్చరర్లు ఆశ, వేణు, అవీన్, రిజ్వాన బేగం, ప్రియాం క తదితరులు పాల్గొన్నారు.ఈ మేరకు గెస్ట్ లెక్చరర్ పావని కుమారి మాట్లాడుతూ రెగ్యు లర్ అధ్యాపకులకు సమానం గా భోధనలు చేస్తున్నప్పటికీ గుర్తింపు రావడం లేదని, విధు లను సక్రమంగా చేస్తూ పది నెలల నుండి వేతనాలు అం దడం లేదన్నారు. ప్రభుత్వం తమపై దయ తలచి వెంటనే విడుదల చేయాలనీ, తమ ఇబ్బందులను పరిష్కరించా లని కోరారు.



# క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేత మే లక్ష్యం

- అందరి అభిప్రాయాలు తీసు కుని డిసిసి అధ్యక్షుల నియామకం
- పార్టీలో కష్టపడ్డ వారికి పెద్ద పీట స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి
- ఏఐసీసీ పరిశీలకులు అజయ్ సింగ్
- డీసీసీల నియామక ప్రక్రియలో భాగంగా ఆదిలాబాద్ సమా వే శానికి హాజరు
- సభకు అధ్యక్షత వహించిన కంది శ్రీనివాస రెడ్డి
- పెద్ద సంఖ్యలో హాజరైన కాంగ్రె స్ శ్రేణులు






ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 14,( ప్రజా జ్యోతి): అందరి అభిప్రాయాలు తీసు కొని డిసిసిల నియామకం చేప డతామని పార్టీ అధిష్టానం కష్ట పడ్డ వారికి ఫలితాన్ని ఇస్తుంద ని కార్యకర్తలు కలిసికట్టుగా ప నిచేసి రానున్న ఎన్నికల్లో గెలి చే లక్ష్యంగా ముందుకు సాగా లని ఏఐసిసి పరిశీలికులు అజ య్ సింగ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ పనితీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకే సం ఘటన్ శ్రు జన్ అభయాన్ కా ర్యక్రమం ఏర్పాటు చేసినట్టు ఏఐసీసీ పరిశీలకులు అజయ్ సింగ్ అన్నారు. అందరు కలిసి గొప్పగా కార్యక్రమాన్ని నిర్వ హించారని అన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారీ దాకా భా రత్ జోడో యాత్ర చేపట్టి రా హుల్ గాంధీ చారిత్రాత్మక ఘ ట్టాన్ని ఆవిష్కరించారన్నారు. రానున్న బీహార్ హర్యానా లో నూ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేసారు. మోదీ గ త ఎన్నికలలో అబ్ కీ బార్ చార్ సౌ పార్ అన్నారని కాని కష్టం మీద 250 సీట్లు దాటా యన్నారు. నల్లధనాన్ని బయ టికి తీస్తానని ప్రగల్బాలు పలికి కార్పోరేట్ల కు కోట్ల రుణాలు మాఫీ చేసారన్నారు.అన్నం పె ట్టే అన్నదాతకు మాత్రం రుణ మాఫీ చేయలేదని విమర్శిం చారు. 2004 లో కాంగ్రెస్ ఇక్క డ గెలిచిందని ఆ తర్వాత ఓ టమికి నేతల మధ్య సఖ్యత లేకపోడమే అన్నారు. కాంగ్రెస్ శ్రేణులంతా కలిసి కట్టుగా ఉం టే ఆదిలాబాద్ లో గత ఎన్నిక లలో పార్టీ ఓడిపోయేదే కాద న్నారు. డీసీసీ అభ్యర్థి నియా మకం విషయంలో అందరి అ భిప్రాయం తీసుకుంటామని తెలిపారు. ఎవర్ని నియమిస్తే బాగుంటుందో చెప్పాలని కోరా రు. అనంతరం మండలం, బ్లా క్, తాలూకా లెవల్లో అధ్యక్షుల ని యామకం చేపడతామన్నా రు.కార్యక్రమానికి ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అధ్యక్షత వహించారు.పార్టీని నమ్ముకుని కష్టపడి పని చేస్తే తప్పకుండా గుర్తింపు వస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. అవకాశం రాలేదని నిరాశ పడవద్దని ఆలస్యమైనా తప్పకుండా గుర్తింపు దక్కు తుందన్నారు.డీసీసీ అధ్యక్షుడి గా ఎవరైతే బాగుంటుందో నిర్మొహమాటంగా పరిశీలకు లకు తమ అభిప్రాయం చెప్పా లని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘటన్ శ్రుజన్ అభియాన్ సమన్వయ కర్త గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కా ర్యదర్శి సిహెచ్ రాంభూపాల్, కార్యక్రమ కోఆర్డినేటర్ సేవాద ళ్ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారె డ్డి, మాజీ కేంద్ర మంత్రి వేణుగో పాల చారి, మాజీ ఎంపీ సో యం బాపూరావు, మాజీ ఎ మ్మెల్యే రాథోడ్ బాపూరావు, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆ త్రం సుగుణ ,ఏఐసీసీ మెంబర్ నరేష్ జాదవ్ , బోథ్ అసెంబ్లీ నియోజక వర్గ ఇంచార్జి ఆడె గజేందర్, భూపెల్లి శ్రీధర్, గుడి పల్లి నగేష్, గంద్రత్ సుజాత, సాజిద్ ఖాన్ , సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల ఆఖరున యాజమాన్యం కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహిస్తున్నది



మంచిర్యాల ,14,అక్టోబర్ (ప్రజాజ్యోతి ): ఈ నెల ఆఖరున సింగరేణి యాజమాన్యం కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహిస్తున్నదని ఐఎన్టియుసి సింగరేణి కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తుందని ఐఎన్టియుసి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు , శ్రీరాంపూర్ బ్రాంచ్ ఇంచార్జ్ జెట్టి శంకర్రావు స్పష్టం చేశారు .శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్ కే- 5 గనిలో మంగళవారం యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని పిట్ కార్యదర్శి కొత్తూరి సంబయ్య నేతృత్వంలో, కేంద్ర నాయకులు పిన్నింటి మల్లారెడ్డి, ల తో పాటు పిట్ కమిటీ సభ్యుల సహకారంతో నిర్వహించారు. ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఈ గనిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించారు .ఈ సందర్భంగాముఖ్య అతిథి జెట్టి శంకర్రావు కార్మికులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు .తమ యూనియన్ పోరాట ఫలితంగా కార్మికులకు నేడు అనేక ఆర్థిక ప్రయోజనాలు లభిస్తున్నాయని, కార్మికుల మిగిలిన అనేక సమస్యల పరిష్కారం కోసం యూనియన్ నేతలు యాజమాన్యంతో చర్చలు జరుపుతున్నామ్మన్నారన్నారు . ఈ సందర్భంగా కార్మికులు పలు సమస్యలను ప్రస్తావించారు, ముఖ్యంగా: కార్మికుడి సేఫ్టీ క్యాప్ ల్యాంప్ ల స్పేర్స్ సప్లై లేనందున, ఫుల్ ఛార్జింగ్ లేని క్యాప్ ల్యాంపులతో అండర్ గ్రౌండ్ లో కార్మికుల ల్యాంప్ ఆరిపోతున్నాయన్నారు. తరుచుగా ప్రమాదాలకు గురవు తున్నామన్నారు. గనిపైన రెస్ట్ హాల్ , కార్మికులు సామాన్లు భద్రపరుచుకునే గదులపై రేకులు డ్యామేజ్ కావడం వల్ల వర్షపు నీరు లోపలికి ప్రవేశించి సామాన్లు తడిసిపోతు న్నాయని తెలిపారు. ఈ సమస్యలపై వెంటనే స్పందించిన జెట్టి శంకర్రావు , కేంద్ర నాయకులు గని యాజమాన్యంతో చర్చించి పరిష్కార చర్యలు చేపట్టారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి బి. జనక్ ప్రసాద్ నాయకత్వంలో కార్యాచరణ రూపు దిద్దుకుంటుందని కార్మికులకు తెలిపారు. గనిలో పనిచేస్తున్న ఉద్యోగులు, సూపర్వైజర్లు, మహిళా కార్మికులు పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు: గరిగే స్వామి, తిరుపతి రాజు, జీవన్ జోయల్ గని నాయకులు, గని నాయకులు- అసిస్టెంట్ పిట్ సెక్రటరీ మహేష్ రెడ్డి, మోతె రవి,సెంట్రల్ సెక్రటరీ పి. మల్లారెడ్డి, ఏరియా నాయకులు పెద్దిరాజు, శ్రీనివాసరావు, షిఫ్ట్ కార్యదర్శి దూట శ్రీనివాస్, శ్రీధర్ల మల్లేష్, యాదగిరి, సంతోష్, రవితేజ్, నరేందర్, రాజ్ కుమార్, కొట్ట తిరుపతి లు పాల్గొన్నారు .



# పోషకాహారంపై పిల్లలు గర్భిణీలకు అవగాహన

జన్నారం,అక్టోబర్14(ప్రజాజ్యోతి) : జన్నారం మండల కేంద్రంలోని అటవీశాఖ టి.డి.సి సెంటర్ లో మంగళవారం రోజున పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మంచిర్యాల జిల్లా డి డబ్ల్యు ఓ రౌఫ్ ఖాన్, ఐసిడిఎస్ సిడిపిఓ రేష్మ లు పిల్లలకు,గర్భిణులకు అవగాహన కల్పించారు. పోషకాహారానికి సంబంధించిన ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేసి తినే ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతాలు పిల్లలకు అన్నప్రాసన అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వారు పోషక విలువలు కలిగిన ఆహారం, ఆహార పదార్థాలు, ఆకుకూరలు, మిల్లెట్స్, చిరుధాన్యాలు, పరిశుభ్రత ప్రాముఖ్యతను గర్భిణులు, పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసి డిపిఓ ప్రియదర్శిక, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, సూపర్వైజర్లు పద్మ, కవిత, రమాదేవి, వెంకటలక్ష్మి, దీపా రోహిణి, పోషణ్ అభియాన్ బిసి లక్ష్మి, ఉమెన్ హబ్ లిప్సిక, విజయ, జన్నారం, దండ పెల్లి మండల అంగన్వాడీ టీచర్లు, పిల్లలు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు

# జీవితాన్ని ఇచ్చే దానం – రక్తదానం

**రతన్ టాటా సేవా మార్గాన్ని కొనసాగిద్దాం**

మంచిర్యాల ,14,అక్టోబర్ (ప్రజాజ్యోతి ): జీవితాన్ని ఇచ్చే దానం, రక్తదానం అని రతన్ టాటా సేవా మార్గాన్ని కొనసాగిద్దామని టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ మంచిర్యాల బ్రాంచ్ మేనేజర్ టి.మనోహర్ రెడ్డి అన్నారు .రతన్ టాటా మొదటి వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని మంచిర్యాల శాఖ టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు . ఈ రక్తదాన శిబిరంలో 30 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ టి.మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, దేశానికి ఎంతో సేవలందించిన గొప్ప పారిశ్రామికవేత్త రతన్ టాటా అని ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన సేవ దృక్పథం స్మరణగా రక్తదాన శిబిరంను నిర్వహించబడినదని, రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చనే సందేశాన్ని అందరికీ చేరవేయడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని వివరించారు . రెడ్ క్రాస్ సొసైటీ ఎం.సి. మెంబర్ కాసర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ శిబిరంలో సేకరించిన రక్తాన్ని తలసేమియా వ్యాధిగ్రస్తులకు, ప్రభుత్వ ఆసుపత్రి పేషెంట్లకు రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ ద్వారా ఉచితంగా అందించబడుతుందన్నారు .ఈ జిల్లా లోని ఏ బ్లడ్ బ్యాంక్ కూడా తలసేమియా వ్యాధిగ్రస్తులకు, ప్రభుత్వ ఆసుపత్రి పేషెంట్లకు ఉచితంగా అందించబడదని కేవలం ఏకైక రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సొసైటీ అందిస్తుందని తెలిపారు . కావున జిల్లాలోని స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రజలు ముందుకు వచ్చి రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేయాలని , రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సిబ్బంది మనోహర్ రెడ్డి, సాయికృష్ణ,లీడర్లు , ఏజెంట్లు స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో 30 మంది రక్త దాతలు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్ వైద్యుడు ప్రేమ్ సాయి,జీవిత కాల సభ్యుడు ప్రేమ్ కుమార్ సింగ్ బ్లడ్ బ్యాంక్ స్టాఫ్ శ్రీనివాస్, లావణ్య,హరీష్ తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 14 ప్రజా జ్యోతి:** జిల్లాలో జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రభావిత గ్రామాలలో అవార్డుల జారీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి జాతీయ రహదారి విస్తరణలో ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ప్రభావిత గ్రామాలలో అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేసి, ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ఓటు చోరిపై రోటి గూడ సంతకాల సేకరణ



**జన్నారం,అక్టోబర్14(ప్రజాజ్యోతి):** ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు మండలంలోని రోటి గూడ గ్రామంలో మంగళవారం రోజున ఎన్.ఎస్.యూ.ఐ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఓటు చోరీ అంశంపై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. బిజెపి దేశంలో ఏ విధంగా ఓటు చోరీ చేస్తున్న విధానాన్ని ప్రజలకు వివరించి సంతకాలు సేకరించారు ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ. ఐ రాష్ట్ర నాయకుడు సోహైల్ షా, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దాసరి గణేష్, రోటి గూడ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉన్నతమైన లక్ష్యం కలిగి చదవాలి.

**జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ కాసమల్ల.**

**లక్సెట్టిపేట అక్టోబర్ 14(ప్రజాజ్యోతి) :** ఉన్నతమైన లక్ష్యం కలిగి చదవాలని అప్పుడే ఉన్నతమైన స్థానం లో ఉంటామని లక్షట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ కాసమల్ల అన్నారు. మంగళవారం లక్షెటిపేట పట్టణంలోని వైష్ణవి మహిళ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులని, మహిళలు సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకొని నిలబడాలని ఆయన సూచించారు. మంచి చదువులు చదువుకొని టాప్ పొజిషన్లో ఉన్నతమైన స్థానాల్లో ఎదగాలని బాలికలు లైఫ్ గోల్ కొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్షట్టిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమిరెడ్డి సత్తన్న, న్యాయవాది గడికొప్పుల కిరణ్ , రహమతుల్లా ,రవీందర్ చాతరాజు శివ శంకర్, కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల కిరణ్ కుమార్ మరియు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్తలపై వేధింపులు జరిగితే పార్టీ ఊరుకోదు

- బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు హెచ్చరిక
- కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడవద్దు
- ఎవరూ ఆత్మహత్యకు పాల్పడవద్దు, కార్యకర్తలకు పార్టీ పూర్తి అండగా ఉంటుంది

**మంచిర్యాల ,14,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** బిజెపి కార్యకర్తలపై వేధింపులు జరిగితే బిజెపి పార్టీ ఊరుకోదని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు హెచ్చరించారు .కార్యకర్తలందరూ అప్రమత్తంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడరాదని, ఎవరూ ఆత్మహత్యకు పాల్పడకూడదని, బిజెపి కార్యకర్తలకు పార్టీ పూర్తి అండగా ఉంటుందని అయన భరోసా కలిపించారు .మంగళవారం మంచిర్యాల జిల్లా పర్యటించారు .కోటపల్లి లో ఇటీవల ఆత్మ హత్యకు పాల్పడి మృతి చెందిన వేమనపల్లి మండలం బిజెపి అధ్యక్షుడు ఏటా మధుకర్ కుటుంబసభ్యులను ఈ పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు . బిజెపి కార్యకర్తలందరికీ పార్టీ అండగా ఉంటుందని, ఎవరూ భయపడకూడదని, ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే పార్టీకి తెలియజేయాలని, ఆత్మహత్య వంటి దురదృష్టకర నిర్ణయాలకు ఎవరూ పాల్పడకూడ దని రాంచందర్ రావు భరోసా కల్పించారు. రాంచందర్ రావు వెంట బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి. సుభాష్ , భరత్ , మాజీ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత , మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్ ,సీతారాం నాయక్ , పద్మా రావు లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమలం బాస్ రాంచందర్ రావు పలు వాఖ్యలు చేశారు . మధుకర్ మరణం చాలా బాధాకరమని, ఆ కుటుంబం ఆవేదన చూసి తీవ్ర బాధ కలిగిందని, మధుకర్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు . జడ్పీటీసీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి తప్పక విజయం సాధించనుండగా, కాంగ్రెస్ పార్టీ రాజకీయ బెదిరింపులు, పోలీసుల వేధింపుల కారణంగా మధుకర్ ఆత్మహత్య ఘటన జరగడం చాలా బాధాకరమని వేమనపల్లి మండలం బిజెపి అధ్యక్షుడిగా మధుకర్ నీల్వాయి ప్రాంతంలో సేవలందిస్తూ, పార్టీ కోసం నిస్వార్ధంగా పనిచేశారన్నారు . కాంగ్రెస్ పార్టీకి చెందిన



కొంతమంది నాయకులు మధుకర్ ను వేధించి, పోలీసుల ద్వారా బెదిరించడం, ఆయన కుటుంబాన్ని కూడా బెదిరింపులకు గురి చేయడం జరిగిందని, బిజెపిలో తిరగొద్దని బెదిరించారన్నారు . ఈ కుట్రలో ప్రధానంగా బాధ్యులు కాంగ్రెస్ నాయకులే అని ఎఫ్ఐఆర్లో పేర్కొన్న వ్యక్తులను ఇప్పటివరకు పోలీసులు అరెస్ట్ చేయలేదని, కాంగ్రెస్ నాయకులతో ఉన్న సత్సంబంధాలు, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా చర్యలు తీసుకోవడం లేదన్నారు . మంచిర్యాల జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల్లో బిజెపి కార్యకర్తలపై వేధింపులు కొనసాగుతున్నాయని, తప్పుడు కేసులు పెట్టి జైలులో పెట్టడం జరుగుతోందని, ఈ ఘటనలో పాత్ర ఉన్న పోలీసు అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని , సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు . కాంగ్రెస్ పార్టీ అరాచకాలు, అన్యాయానికి వ్యతిరేకంగా బిజెపి పోరాటం కొనసాగుతుందని, మధుకర్ కుటుంబాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కూడా పరామర్శించి భరోసా కల్పించారన్నారు . మధుకర్ ఆత్మహత్య ఘటనపై రామగుండం పోలీస్ కమిషనర్ కు టిజి బిజెపి ధ్యక్షుడు రాంచందర్ రావు ఫిర్యాదు చేశారు . ఏ కార్యకర్తకు కూడా ఇలాంటి పరిస్థితి రావద్దని, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలకు హాని తలపెట్టాలని చూస్తే, బిజెపి ఊరుకోబోదని మరోసారి హెచ్చరిస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

## సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం కృషి

**మంచిరాల ప్రతినిధి అక్టోబర్ 14 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్, లక్షెట్టిపేట మండల కేంద్రాలలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో అన్ని సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయులతో గుణాత్మక విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ గైర్హాజరు అయినట్లయితే, అందుకు గల కారణాలను తెలుసుకోవాలని, విద్యార్థుల హాజరు శాతం పెంపొందించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాల తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వ్యక్తిగత పరిశుభ్రత



పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు. సెలవులు పూర్తిచేసుకుని తిరిగి పాఠశాలకు హాజరు కాని విద్యార్థుల తల్లిదండ్రులను ఫోన్ లో సంప్రదించి విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు చర్యం తీసుకోవాలని తెలిపారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యసనా సామర్థ్యాలను పరీక్షించారు. జిల్లాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలో విద్యనభ్యసించి నీట్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నిర్మల్ జిల్లాలో ఎం.బి.బి.ఎస్. సీటు సాధించిన విద్యార్థినిని స్ఫూర్తిగా తీసుకుని చదువులో రాణించాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణికి లాభాలు వస్తున్న కార్మికుల సంక్షేమ చర్యలపై పట్టింపు లేని యాజమాన్యం

**సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి**



**మంచిర్యాల ,14,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** సింగరేణికి లాభాలువస్తున్న కార్మికుల సంక్షేమ చర్యలపై యాజమాన్యం పట్టింపు లేని విధంగా వ్యవహరిస్తూన్నదని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి ఆరోపించారు . శ్రీరాంపూర్ లోని ఆర్కే -5 గని వద్ద మంగళవారం జరిగిన యూనియన్ సమావేశంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి కార్మికులను కలుసుకొని మాట్లాడుతూ, వేలకోట్ల లాభాలు వస్తున్న యాజమాన్యం కార్మికుల సంక్షేమంను పట్టించుకోవడం లేదని, గతంలో ఉత్పత్తి సాధించుకోవాలని కార్మికులకు ప్రోత్సాహకరంగా ఉండేందుకు దీపావళి సందర్భంలో ఇచ్చే స్వీట్ బాక్సులను ఇవ్వడం లేదన్నారు. కార్మిక వాడలలో పారిశుద్ధ్య వ్యవస్థ, కాని క్వాటర్ల రిపేర్లను సమయానికి చేయడం లేదని, చివరకు యాజమాన్యం ఇవ్వాల్సిన కనీస సౌకర్యాలైన వైద్యంలో కూడా ఎల్ వన్ మందులను సప్లై చేస్తూ ఆసుపత్రులలో సరైన సౌకర్యాలు కల్పించడం లేదని, నిధులను కేటాయించినట్లు చూపడమే తప్ప ఖర్చు చేయడం లేదని విమర్శించారు. కొలిండియాలో అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా కార్మిక సమస్యలను పరిష్కరిస్తుంటే సింగరేణిలో మాత్రం గెలిచిన సంఘాలు యాజమాన్యానికి అనుకూలంగా మారి సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. అందులో భాగంగానే రెండు సంవత్సరాల కాలపరిమితి దగ్గరికి వస్తున్న ఇప్పటివరకు సునీత ఇంటి పథకానికి వేస్తామన్న కమిటీల జాడలేదని , మళ్లీ అవే డిమాండ్లను వచ్చే ఎన్నికల్లో చెప్పుకుంటూ పోవడమే తప్ప పరిష్కరించాలన్న ధ్యాసే గెలిచిన సంఘాలకు కనిపించడం లేదని విమర్శించారు. మరోవైపు గతంలో అపాయింట్మెంట్ లెటర్లు గొప్పగా ఇచ్చిన యాజమాన్యం ప్రభుత్వం ఇప్పుడు మెడికల్ టెస్టులు పూర్తి అయిన కానీ అపాయింట్మెంట్ లెటర్లు ఇవ్వడం లేదని, మెడికల్ బోర్డును కూడా నిర్వహించకుండా ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడుతున్న వారిని ఆర్థిక నష్టం చేయించే ప్రయత్నాలు చేస్తున్న యాజమాన్యం తీరును గెలిచిన సంఘాలు పట్టించుకోవడం లేదన్నారు. నాగాలా పేరుతో డిస్మిస్ చేసిన వారికి ఇప్పుడు సస్పెండ్ చేయడం ఏ విధంగా సరైనదని, విజిలెన్స్ పెండింగ్ లతో కాలయాపన చేస్తూ పోతున్న యాజమాన్య తీరు సరికాదన్నారు . గెలిచిన సంఘాలు ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చేలా అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని పోరాటాలకు పిలుపునివ్వాలని డిమాండ్ చేశారు. నిజాయితీగా పని చేస్తున్న సంఘాలకు సభ్యత్వం ఇచ్చి కాపాడు కోవాల్సిన బాధ్యత కార్మికులదేనని, సభ్యత్వం లేకపోతే రానున్న రోజులలో వేజ్ బోర్డుల లో కానీ ప్రభుత్వం యాజమాన్యం పరంగా కానీ గుర్తింపు ఉండకపోవడం వల్ల కార్మికులు దీర్ఘకాలిక ప్రయోజనాల్లో నష్టం కలిగే అవకాశం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియ అధ్యక్షులు గుల్ల బాలాజీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంగళ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మెడివెల్లి శ్రీనివాస్, సాయిల శ్రీనివాస్, ఫీట్ కార్యదర్శి చిగురు లక్ష్మణ్, బట్టు సురేందర్, వెంకట్ రెడ్డి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా ధమ్మ దీక్ష దివస్



**వాంకిడి, అక్టోబర్14(ప్రజాజ్యోతి ):** వాంకిడి మండల కేంద్రం లోని అక్టోబర్ 14 ధమ్మ దీక్ష దివస్ ను వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. 1956 అక్టోబర్ 14 న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత దేశంలోని దాదాపు 6 లక్షల మందికి బౌద్ధ ధమ్మ దీక్ష ఇచ్చారని ఆ రోజూ నుండి ఈ అక్టోబర్ 14 దినాన్ని దీక్ష దివస్ గా నిర్వహించడం జరుగుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ 14 అక్టోబర్ 1956 రోజు 1956న మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా కేంద్రంలో, 1960 డిసెంబర్ 8 న వాంకిడిలో, 2006 అక్టోబర్ 29 లో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో, 27 అక్టోబర్ 2007 లో సిర్పూర్ కాగజ్ నగర్ లో ఈ ధమ్మ దీక్ష ఇచ్చారని అప్పటి నుండి ఇక్కడి బహుజనులు దినాన్ని ఘనంగా జరుగు తున్నారని ఆయన అన్నారు. అంతకు ముందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి, త్రీ సరన్, పంచశీల ,ఆలపించిన సీనియర్ నాయకులు బౌద్ద ఉపాసకులు, భారతీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ సంఘం మండల గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే ద్వారా పంచశీల జెండా ఆవిష్కరించడం జరిగింది.

# ఆటో సమస్యలపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు వినతిపత్రం

**మంచిర్యాల ,14,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లా పర్యటనకు వచ్చిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు ఆటో సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక కమిటీ చైర్మన్, మంచిర్యాల బిజెపి సీనియర్ నాయకుడు గాజుల ముఖేష్ గౌడ్ నాయకత్వములో , తాండూర్ మండల ఆటో యూనియ అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ పాషా ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం ఇచ్చారు . 2023 ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీల మేరకు ఆటో సంక్షేమ బోర్డు, సంవత్సరానికి కాకుండా నెల నెలకు 12 వేలు ఆతహత్య చేసుకున్న ప్రతి ఆటో డ్రైవర్ కుటుంబానికి 25 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలన్నారు . అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మండల కేంద్రంలో ఆటో కార్మికులు సేద తీరడానికి , భోజనం చేయడానికి ఒక ఎకరం స్థలంలో ఆటో భవన్ నిర్మాణం, అభివృద్ధి పథంలో భాగంగా రోడ్డు విస్తరణ కార్యక్రమంలో అడ్డాలు, పార్కింగ్ స్థలాలు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తో చర్చించి మీ సమస్యల పరిష్కారానికి, తెలంగాణ రాష్ట్రంలోని మా శాసనసభ్యులతో అసెంబ్లీలో గలం విప్పాలని చెప్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మంద రవి. నిలరాపు, రవి, వెంకటేష్ లు పాల్గొన్నారు .



# పాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబు దారితనం ఉండాలి

**మంచిర్యాలలో యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాంపెయిన్**

**మంచిర్యాల ,14,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** పాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబు దారితనం లాంటి అంశంతో తెలంగాణలో యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు . సమాచార హక్కు చట్టం 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంచిర్యాల జిల్లా స్థాయి ఉద్యమకారుల దరఖాస్తుదారుల, పౌరుల విస్తృత సమీక్ష సదస్సులను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం సమాచార హక్కు చట్టం అమలై 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్ టి ఐ జిల్లా కన్వీనర్ జీవన్ జోయల్ ఆధ్వర్యంలో మంచిర్యాల సివి రామన్ కాలేజీ లో కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య. ఆర్ టి ఐ రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు. జిల్లా కమిటీ సభ్యులు హాజరు అయ్యారు . వీరిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సదస్సులో జీవన్ జోయల్ జిల్లా కన్వీనర్ తో పాటు జిల్లా కమిటీ సభ్యులు నతానియాల్ ,రజిని, ప్రియదర్శిని, మోహన్, రమేష్ లు పాల్గొన్నారు .

# తెలుగులో దుండే రాజేశ్వరికి డాక్టరేట్ పట్టా



**మంచిర్యాల ,14,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** తెలంగాణ “ ప్రాంత పెరిక కుల సంస్కృతి సాంప్రదాయాలు %-% అధ్యయనం” అనే అంశంపై తెలుగు భాషలో తెలుగు విశ్వవిద్యాలయానికి పీహెచ్డీ సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించినందుకు గుండె రాజేశ్వరి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెల్దండి నిత్యనందరావు, రిజిస్టార్ కోట్ల హనుమంతరావు, ఆచార్య బట్టు రమేష్, జానపద గిరిజన విజ్ఞాన పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్నలు అభినందించారు. అదేవిధంగా పీఠం సిబ్బంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ దామోదర్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ సురేష్, డాక్టర్ సతీష్ లు కూడా ప్రశంసించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల పెరిక సంఘాలు అలాగే మంచిర్యాల ప్రాంతానికి చెందిన ప్రముఖులు పాత మంచిర్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, చెన్నూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గుండె రాజేశ్వరి కృషిని కొనియాడారు. అదే విధంగా ఆమె కుటుంబ సభ్యులకు కూడా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా సాహితీ సంరక్షణ సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దండనాయకుల వామన్ రావు, అల్లాడి శ్రీనివాస్, కార్యవర్గం కూడా అభినందనలు తెలిపారు .

# విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

౨-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్. **లక్షెట్టిపేట,అక్టోబర్ 14(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. తరగతి గదులు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో అన్ని సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయులతో గుణాత్మక విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ గైర్హాజరు అయినట్లయితే, అందుకు గల కారణాలను తెలుసుకోవాలని, విద్యార్థుల హాజరు శాతం పెంపొందించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాల తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వ్యక్తిగత పరిశుభ్రత



పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు. సెలవులు పూర్తిచేసుకుని తిరిగి పాఠశాలకు హాజరు కాని విద్యార్థుల తల్లిదండ్రులను ఫోన్ లో సంప్రదించి విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు చర్యం తీసుకోవాలని తెలిపారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసనా సామర్థ్యాలను పరీక్షించారు. జిల్లాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలో విద్యనభ్యసించి నీట్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నిర్మల్ జిల్లాలో ఎం.బి.బి.ఎస్. సీటు సాధించిన విద్యార్థినిని స్ఫూర్తిగా తీసుకుని చదువులో రాణించాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఓ కవిత, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆన్లైన్ బెట్టింగ్ లు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తం గా ఉండాలి.

**లక్షెట్టిపేట,అక్టోబర్ 14(ప్రజాజ్యోతి) :** విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి, మొబైల్లో వచ్చే లింకులను ఓపెన్ చేయవద్దని స్థానిక ఏఎస్ఐ అన్వర్ విద్యార్థులకు సూచించారు. సోమవారం పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల, కళాశాల విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి కాలంలో ప్రతి ఒకరి ఇంట్లో స్మార్ట్ మొబైల్స్ ఉండడం సహజమేనని ఆ ఫోన్లో ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా నెంబర్లు, తదితర ముఖ్యమైన విషయాలన్నీ అందులో ఫీడ్ చేస్తారని, అందువల్ల సైబర్ మోసగాళ్లు పలు రకాల లింకులను పంపించడం జరుగుతుందన్నారు. మీయొక్క తల్లిదండ్రులు సరిగ్గా విద్య రానివారైతే అలాంటి లింకులు ఓపెన్ చేసినట్లయితే డబ్బులు అన్ని దోచేసుకుంటారని తెలిపారు. మీరు చదువుకున్నారు కాబట్టి మీ తల్లిదండ్రులకు ఇలాంటి విషయాన్ని క్లుప్తంగా వివరించాలని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులు ఫోన్లో, ఫ్రీ ఫైర్, తదితర యాప్ లు ఉంటాయని, వచ్చే క్రీడలతో పాటు పలు రకాల యాప్



లు ఉంటాయని ఓపెన్ చేసి ఆడినట్లయితే వాటి ద్వారా కూడా డబ్బులు మోసపోయే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఎవరు కూడా తెలియని మెసేజ్లు కానీ లింకులు గానీ వచ్చినట్లయితే వాటిని ఓపెన్ చేయవద్దని కోరారు. విద్య నేర్చుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి కానీ డ్రగ్స్ గంజాయి తదితర మత్తు పదార్థాలకు అలవాటు కావద్దని అన్నారు. అనంతరం పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిహెచ్ మంగ, ఏటీపీ తిరుమల్, పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు .

# సుదీర్ఘంగా సాగిన బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

**మంచిర్యాల, 14, అక్టోబర్ ( ప్రజా జ్యోతి ):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలే ప్రధాన అంశంగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో వాడి వేడిగా మంగళవారం చర్చ జరిగింది. మంచిర్యాల జడ్పీ చైర్మన్ పై నాయకులు గురి పెట్టారు. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యాలయం హైదరాబాదు లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం సుదీర్ఘంగా సాగింది, రానున్న స్థానిక ఎన్నికలే ప్రదానంగా వాడి వేడి చర్చ సాగింది. 33 జిల్లాల నాయకులకు దిశా నిర్దేశం చేశారు రాష్ట్ర నాయకత్వం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయ బావుటా ఎగిరేసేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర



అధ్యక్షులు ఇబ్రం శేఖర్ మాట్లాడుతూ, మంచిర్యాల జడ్పీ చైర్మన్ కైవసం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా నాయకులకు సూచించారు. ఈ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జాతీయ కోఆర్డినేటర్ అతర్ సింగ్ రావు, సెంట్రల్ కోఆర్డినేటర్ సురేష్, ఆర్య ఉమ్మడి తెలుగు రాష్ట్రాల కోఆర్డినేటర్ ఎం బాలయ్య, స్టేట్ కోఆర్డినేటర్ నిషాని రామచంద్రం, రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రమ్ శేఖర్, రాష్ట్ర నాయకులు కాదాసి రవీందర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, నూతన జిల్లా ఇన్చార్జి లు నాగుల కిరణ్, బాబు దాగాం, శ్రీనివాస్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్, ఇతర జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై కట్టుదిట్టమైన చర్యలు



**మంచిర్యాల ,14,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** అక్రమ ఇసుక రవాణాపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని టి.జి.ఎం.డి.సి. మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల ప్రాజెక్టు అధికారి పి.రామకృష్ణ మంగళవారం తెలిపారు . ఈ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టి.జి.ఎం.డి.సి. మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల ప్రాజెక్టు అధికారి పి.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుక మాఫియా కొనసాగుతుందని, అధికారులు నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్నారని, సామాజిక మాధ్యమాలలో వస్తున్న అవాస్తవ కథనాలలో ఎలాంటి నిజం లేదన్నారు. జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఇసుక అక్రమ రవాణా జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్టడంతో పాటు సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇసుక రవాణా పారదర్శకంగా లబ్ధిదారులకు అందుతుందని, ఈ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, అసంబద్ధమైన, అవాస్తవ ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని తెలిపారు.

# ఎస్ఆర్పి-1 గని వద్ద తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సమావేశం



**మంచిర్యాల ,14,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా లోని ఎస్ఆర్పి-1 గని వద్ద తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సమావేశం లో మంగళవారం అలై బలై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి , శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్, సెంట్రల్ నాయకులు పనుగంటి సత్తయ్య, పెట్టం లక్ష్మణ్ , ఏరియా జాయింట్ సెక్రటరీ ఐద తిరుపతి రావు , ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల రాజేశం , పిట్ సెక్రటరీ కుర్మా వికాస్ , సహాయ కార్యదర్శి మేడం తిరుపతి లు పాల్గొన్నారు. శ్రీరాంపూర్ ఏరియా సోషల్ మీడియా ఇంచార్జి సముద్రాల అన్వేష్, కొమ్ము రవిల ఆధ్వర్యంలో నేడు కార్మికులతో జరిగిన ఈ " అలై బలై" కార్యక్రమంలో యూనియన్ చందా కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

# మానవత్వాన్ని చాటుకున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు



**మంచిర్యాల, 14, అక్టోబర్( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ అండ్ పీసీ సెక్యూరిటీ విభాగంలో విధులు నిర్వహించే ప్రైవేటు సెక్యూరిటీ గార్డు లు మానవత్వాన్ని చాటుకున్నారు. గత కొన్ని రోజుల క్రితం తోటి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు వి.భాస్కర్ ఇంటి నుంచి డ్యూటీకి వస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనానికి ఒక్కసారిగా వీధి కుక్కలు అడ్డు రావడంతో ద్విచక్ర వాహనం బోల్తా పడి తలకు తీవ్ర గాయాలపాలై ఆస్పత్రి పాలయ్యాడు. దాంతో తోటి సెక్యూరిటీ గార్డులందరూ 15 వేల 300 లను జమ చేసి మంగళవారం శ్రీరాంపూర్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి చేతుల మీదుగా భాస్కర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మేదారులు కళ్యాణ్, శ్రీనివాస్, ఎస్ఈసిఎస్ఎస్ కాంట్రాక్టర్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

## పీహెచ్సీ లోన్వెల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవత ఆదేశాల మేరకు ఫలేరియా ట్రాన్సేషన్ అసెస్మెంట్ పది రోజుల సర్వేలో భాగంగా హిరాపూర్ లో మెడికల్ క్యాంపు



**సిర్పూర్ (టి): అక్టోబర్ 14, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండల కేంద్రంలోని లోన్వెల్లి గ్రామంలో పిహెచ్సి ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవత ఆదేశాల మేరకు పది రోజుల ఫలేరియా ట్రాన్సేషన్ అసెస్మెంట్ సర్వేలో భాగంగా రెండవ రోజు సిర్పూర్ (టి)మండలంలోని హీరాపూర్ గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఆసుపత్రి సిబ్బంది సూపర్వైజర్ పద్మావతి, ఎంఎల్హెచ్పి ప్రశాంత్, ల్యాబ్ టెక్నీ షియన్ కృష్ణ, హెల్త్ అసిస్టెంట్లు నరసయ్య,రాజలింగు, ఏఎన్ఎం లలిత, ఆశా వర్కర్ కమలతో కలిసి మెడికల్ క్యాంపు నిర్వ హించారు.ఈ క్యాంపులోగ్రామం లోని చాలామంది వివిధ అనా రోగ్య సమస్యలతో పాల్గొన్నారు. పాల్గొన్న పేషంట్లను సిబ్బంది పరీక్షించారు.బ్లడ్ సేకరించిరక్త పరీక్ష అనంతరం వారికి రోగ నిర్ధారణ చేసి డెంగ్యూ, మలే రియా,టైఫాయిడ్,చికెన్ గున్యా, ఫలేరియా వ్యాధులకు చికిత్స చేసిన అనంతరం మందులు పంపిణీ చేశారు. అనంతరం మెడికల్ సిబ్బంది మాట్లాడుతూ!ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీళ్లు నిలువ లేకుండా జాగ్రత్తగా పడాలని, నిల్వ ఉన్న నీటిని తొలగించాలని నిల్వ ఉన్న నీటిలో కొబ్బరి నూనె చుక్కలు వేయాలని సూచించా రు.నీటిలో దోమలు,ఈగలు వ్యాపించి వాటి కాటి వలన మన ఆరోగ్యానికి హాని కలుగుతుందని, తినే ఆహారంపై ఈగలు వ్యాపించి కీటకాలను చేరవేస్తాయని అందు వలన ఆరోగ్యం దెబ్బతింటుందని ఇంటి పరిసరాలు ఎలాంటి చెత్తా చెదారం నీటి నిల్వ లేకుండా చూడాలని గ్రామస్తులను పరిశు భ్రత గురించి అవగాహన కల్పించారు.ఆరోగ్యం గురించి తగు సూచనలు చేశారు. నీట్ నెస్ గా ఉండాలని భోజనం సమయంలో కాళ్లు చేతులు ముఖం మంచిగా కడుక్కొని తినాలని మంచి ఆరోగ్యకరమైన ఆహారం భుజించాలని హితవు చేశారు.ఈ కార్యక్రమంలో హీరాపూర్ గ్రామస్తులు,పేషెంట్లు మెడికల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్) లో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు



**సిర్పూర్(టి) అక్టోబర్ 14, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని కాగజ్నగర్ మండలంలో ఉన్న ప్రాచీన ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ నాయకులతో కలిసి ఎస్ ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వాసాకె సాయికుమార్ మాట్లాడుతూ! జిల్లాలో ఉన్న విద్యారంగ సమ స్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ సంఘంలో సభ్యులుగా చేరాలని జిల్లాలోని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు.జిల్లా వ్యాప్తంగా విద్యా రంగంలో అనేక సమస్యలు ఉన్నాయని,ఆ సమస్యలను పరి ష్కరించాలని కోరారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాల(ఓల్డ్) లో త్రాగు నీటి సమస్య, తరగతి గదులు సరిపడా లేవని, డైనింగ్ హాల్లో విద్యార్థులకు పాఠాలు బోధిస్తు న్నారని,మూత్రశాలలు,మరుగు దొడ్లు సరిగ్గా లేవని విద్యార్థులు తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు.వెంటనే పై సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు దీపక్ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం శిబిరం



**సిర్పూర్ (టి) అక్టోబర్ 14, జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ పట్టణంలోని ప్రజా లైఫ్ కేర్ ఆస్పత్రిలో ఫౌండే షన్ ప్రతి మంగళవారం నిర్వ హిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందనలో భాగంగా ఈ రోజు ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి 42 మందిని పరీక్షించగా అందులో 21 మందికి ఆపరేషన్ అవసరమని వారికి విడతల వారిగా ఆపరేషన్ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.అదేవిధంగా ప్రతి మం గళవారం కంటి పరీక్షలు నిర్వ హించడం జరుగుతుందని కంటి శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాల ని ప్రజాబంధు ఫౌండేషన్ అధ్య క్షులు సిర్పూర్(టి) ఎమ్మెల్యే డాక్టర్.పాల్వాయి హరీష్ బాబు బాబు తెలిపారు.

## యువత ఔత్సాహికులకు షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ పోటీలు

సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాలలో పోలీసుల సేవ,ఇతర పోలీసుల కీర్తి ప్రతిష్ట లను పెంపొందించే అంశాలపై 3నిమిషాలకు తగ్గించకుండా షార్ట్ వీడియోలను రూపొందించాలని, అదేవిధంగా పోలీసులు చేసినటు వంటి సేవల ఫోటోలను (10%ఇ%8 సైజ్) అందించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన మొదటి మూడు ఫోటోలను, వీడియోలను జిల్లాలో బహుమతి ప్రధానం చేస్తూ, రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి రాష్ట్ర పోటీల్లో పాల్గొనే విధంగా అర్హత లభిస్తుందని తెలియజే శారు.ఈ ఫోటోలను వీడియోలను అక్టోబర్ 23 వ తారీకు లోగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఐటీ కోర్ విభాగంలో ( ఐటీ కోర్ కో ఆర్డినేటర్-87126 70527) ఫోటోలు మరియు పెన్ డ్రైవ్ నందు వేసిన షార్ట్ ఫిలిం ను అందించాలని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, ఆసిఫాబాద్ జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులకు ఆన్లైన్ వ్యాసరచన పోటీ (Essay Writing Competition) నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో 6వ తరగతి నుండి పీజీ విద్యార్థులు పాల్గొనవచ్చుఅని అన్నారు.



## నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన సాయి వర్షిత

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి):** మన సంస్కృతి సంప్రదాయాలకు నెలవైన కూచిపూడి నృత్యంపై చిన్నారులు ఆసక్తి కనబరుస్తున్నారు. చిన్నప్పటి నుంచే సంప్రదాయ భారతీయ నృత్యాలపై ఆధ్యాత్మిక ఆలయ కమిటీల ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శనలిచ్చి అందరినీ మెప్పిస్తున్నారు. రామకృష్ణాపూర్ తవక్కల్ పాఠశాలలో చదువుతున్న సాయి వర్షిత ఇటీవల కరీంనగర్ కళాభారతి ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య పోటీల్లో నాట్య మయూరి 2025 అవార్డు అందుకోవడం జరిగిందని తవక్కల్ పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ ఒక ప్రకటనలో తెలిపారు.అలాగే జాతీయస్థాయిలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో జాతీయస్థాయి నటరాజ అవార్డు అందుకోవడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యతో పాటు సంప్రదాయ కళలను నేర్చుకోవాల్సిన ఆవశ్యకత ఉందని, ఇలాంటి విద్యార్థులను తవక్కల్ పాఠశాల యాజమాన్యం ఎప్పటికీ ప్రోత్సహిస్తుందన్నారు. సాయి వర్షిత పాల్గొన్న ప్రతి పోటీల్లో గెలిచి పథకాలు సాధించినందుకు గాను పాఠశాలకు, తల్లిదండ్రులకు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. అనంతరం సాయి వర్షిత తల్లిదండ్రులైన సురేష్, రాజమణి దంపతులను స్కూల్ ఆవరణలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బిక్షపతి టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## సిర్పూర్(టి)లోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల భవనాన్ని మరమ్మ తులు నిర్వహించాలి

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి వినతి పత్రం సమర్పించిన సిర్పూర్(టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు**

**సిర్పూర్(టి): అక్టోబర్ 14, ప్రజాజ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు సిర్పూర్(టి) సాం ఘిక సంక్షేమ బాలుర వసతి గృహం యొక్క మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని హైదరాబాద్ హైదరాబాద్ బయలుదేరి మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఈ రోజు ఎస్సీ, ఎస్టీ , మైనారిటీ వెల్ఫేర్ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి సోషల్ వెల్ఫేర్ బాలుర గృహ భవన మానవత్తులు చేపట్టాలని వినతి పత్రం సమర్పించిన అడ్లూరి లక్ష్మణ్ తో సిర్పూర్ టి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ సిర్పూర్(టి)లోని సోషల్ వెల్ఫేర్ బాలుర గురుకుల పాఠశాల,అదేవిధంగా ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలకు భవనాలకువెంటనే మరమ్మతులు చేపట్టాలని అన్నారు. 500 మంది విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాలలో విద్యా సంవత్సరం నష్టపోకుండా చూడాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి మరమ్మతులకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ముధోల్ శాసన సభ్యులు రామారావు పటేల్ పాల్గొన్నారు.

